# హెచ్ఐవీ... ఎయిడ్స్

1. ఇటీవలి కాలంలో 3 మిలియన్లకు పైగా వ్యక్తులను బలిగొన్న వ్యాధి _____.
2. హెచ్ఐవీ.. ఎయిడ్స్ సోకిన పిల్లలకు _____ జీవితాన్ని గడిపే అవకాశం ఇవ్వాలి.
3. హెచ్ఐవీ_____ కుటుంబానికి చెందింది.
4. హెచ్ఐవీ_____ తరగతికి చెందింది.
5. హెచ్ఐవీని 1983లో _____, 1984లో_____లు వేర్వేరుగా కనుగొన్నారు.
6. ఎయిడ్స్‌ను కలిగించే జీవి _____.
7. సాధారణంగా హెచ్ఐవీ వ్యాప్తికి అనుకూలించే మార్గం _____.
8. హెచ్ఐవీకి వాహకం _____.
9. హెచ్ఐవీ సోకిన వ్యక్తి వెంటనే _____చిహ్నాలను చూపలేడు.
10. హెచ్ఐవీ ఉనికిని తెలిపే పరీక్ష _____.
11. సురక్షితంకాని లైంగిక సంబంధాలు అంటే _____ ఉపయోగించకపోవడం.
12. హెచ్ఐవీ సోకడం వల్ల కలిగే తదుపరి ఫలితం _____.
13. ఒక వ్యక్తికి _____ సోకినప్పటికీ అతనికి ఆ విషయం తెలియదు.
14. _____ ల వ్యాప్తి, ఎయిడ్స్‌ల మధ్య దగ్గరి సంబంధం ఉంది.
15. _____ కాటు వల్ల హెచ్ఐవీ వ్యాప్తి చెందదు.
16. హెచ్ఐవీ సోకిన పిల్లలను పాఠశాలలో చేర్చుకునే విధానం _____.
17. భారత దేశంలో మొదటి ఎయిడ్స్ కేసును కనుగొన్న సంవత్సరం _____.
18. 2003 వరకు భారత దేశంలో హెచ్ఐవీ సోకిన వారి సంఖ్య _____.
19. 2003 వరకు ఆంధ్రప్రదేశ్‌లో హెచ్ఐవీ సోకిన వారి సంఖ్య _____.
20. హెచ్ఐవీ పరిమాణం _____.
21. హెచ్ఐవీ ఆకారం _____.
22. హెచ్ఐవీ నిర్ధారించటానికి జరిపే రక్త పరీక్షలు _____, _____ , _____.
23. మొదటి ఎయిడ్స్ కేసు భారతదేశంలో _____ ప్రాంతంలో కనుగొన్నారు.
24. హెచ్ఐవీ _____ అనే ఎంజైమ్ కారణంగా ఆకారాలను మారుస్తుంది.
25. హెచ్ఐవీ పూర్తి పేరు _____.
26. ఎయిడ్స్ పూర్తి పేరు _____.
27. ఎయిడ్స్ వ్యాధి _____ వల్ల వస్తుంది.
28. రక్తంలో హెచ్ఐవీ ఉన్నప్పటికీ ప్రతి రక్షకాలు కనిపించని దశను _____ అంటారు.
29. ఆంధ్రప్రదేశ్‌లో_____ శాతం సంక్రమణలు సురక్షితం కాని లైంగిక సంబంధాల వల్ల వ్యాప్తి

SAKSHI

చెందుతున్నాయి.

30. సరైన నిర్ణయాన్ని తీసుకునే నైపుణ్యానికి ______ అవసరం.

31. పరిస్థితులకు అనుగుణంగా ప్రవర్తించడం అనేది ______ నైపుణ్యం.

32. వ్యక్తి స్వేచ్ఛగా మాట్లాడటానికి కావాల్సిన నైపుణ్యం ______.

33. స్నేహితులు, బంధువులతో చక్కని సంబంధాలను ఏర్పరచగల నైపుణ్యం ______.

34. తమ అభిప్రాయాలను, భయాలను, సందేహాలను నిర్భయంగా వ్యక్త పరచడం ______ నైపుణ్యం.

35. హెచ్ఐవీకి మందులేదు ______ ఒక్కటే మార్గం.

36. ______ సిరంజిలను, సూదులను వాడాలి.

## జవాబులు

1. ఎయిడ్స్; 2. సాధారణ; 3. రెట్రోవిరిడే; 4. లెంటి వైరస్; 5. ల్యూక్ మ్యాంటగ్నాయర్, రాబర్ట్‌గాలో; 6. వైరస్; 7. రక్తం; 8. మానవ రక్తం; 9. వ్యాధి; 10.రక్త పరీక్ష; 11. కండోమ్; 12. ఎయిడ్స్ దశ; 13. హెచ్ఐవీ; 14. ఎస్‌టీడీ; 15. దోమ; 16. ఇతర మామూలు పిల్లల వలే; 17. 1986; 18. 40 లక్షలు; 19. 4 లక్షలు; 20. 120 నానోమీటర్ ($10^{-9}$ మీ.); 21. ఐకోసా హెడ్రల్; 22. ఎలీసా పరీక్ష, వెస్టన్ బ్లాట్ పరీక్ష, పీసీఆర్ పరీక్ష; 23. చెన్నై; 24. రివర్స్‌ట్రాన్స్ క్రిప్టేజ్; 25. హ్యూమన్ ఇమ్యునో డెఫిషియన్సీ వైరస్; 26. ఎక్వ్యయిర్డ్ ఇమ్యునో డెఫిషియన్సీ సింద్రోమ్; 27. హెచ్ఐవీ; 28. విండో పీరియడ్; 29. 91; 30. చక్కని ఆలోచన; 31. సమస్య లను అధిగమించే నైపుణ్యం; 32. సంభాషణ నైపుణ్యం; 33. వివిధ రకాల వ్యక్తులతో వ్యవహరించే నైపుణ్యం; 34. సంభాషణ నైపుణ్యం; 35. నివారణ; 36. స్టెరిలైజ్డ్.